క్లుప్తంగా

షర్మిల అరెస్టు అప్రజాస్వామికం



కన్నాయిగూడెం: వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిల అరెస్టు అప్రజాస్వామికమని మండల అధ్యక్షుడు కల్వచర్ల భిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షర్మిల తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను నిలదీస్తుందని అరెస్టు చేశారని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

సమ్మెకు అనుమతి ఇవ్వాలని వినతి



వెంకటాపురం(కె): ఈ నెల 28 నుంచి చేపట్టబోయే సమ్మెకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై తిరుపతిరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు సంజీవరావు, ప్రవీణ్, జనార్దన్, మౌనిక తదితరులు ఉన్నారు.

పరామర్శ



ఏటూరునాగారం: ఏటూరునాగారం ఆత్మవైశ్యన్ దుర్గం రమణయ్య గాయపడి వరంగల్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో బాధితుడిని మంత్రి సత్యవతిరాథోడ్ మంగళవారం పరామర్శించారు. రమణయ్య ఆరోగ్య క్షేమాన్ని తెలుసుకున్నారు. తాము అండగా ఉంటామని అధైర్యపడొద్దని ధైర్యాన్ని నింపారు. ఆమె వెంట జెడ్పీ చైర్మన్ జగదీష్, నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు



మంగపేట: మండలంలోని రాజుపేట కెనరాబ్యాంక్ ఎదుట ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలురకు తీవ్ర గాయాలయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన సంఘటన వివరాలు ఇలాఉన్నాయి. రమణక్కపేటకు చెందిన మంచర్ల బాల వినయ్, ఇందారపు కుశ్వంత్ ఇద్దరు మోపెడ్‌పై రాజుపేటకు వెళ్తున్నారు. వారి ముందు వెళ్తున్న కారు డ్రైవర్ రోడ్డుపై భారీ గుంత ఉండటంతో సడన్ బ్రేక్ వేశాడు. కారు వెనుకాల ఉన్న మోపెడ్ కారును వెనుక ఢీకొట్టడంతో కారు అద్దాలు పగిలి మోపెడ్‌పై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరు యువకులను ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కుశ్వంత్ అనే యువకుడి కుడి చేయి మణికట్టు వద్ద నరం తెగి పోవడంతో వైద్యులు జిల్లా ఏరియా ఆస్పత్రికి రెఫరీ చేశారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న ఇద్దరు బాధితులను రామకృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ నాగరమేష్ పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

వ్యాను ఢీకొని గేదె మృతి





వాజేడు: మండల పరిధిలోని సుందరయ్య కాలనీ, గుమ్మడి దొడ్డి గ్రామాల మధ్యన 163 నంబర్ జాతీయ రహదారిపై పచ్చి మిర్చి లోడు వ్యాను గేదెను ఢీ కొట్టింది. ఈ ఘటనలో గేదె మృతి చెందగా వ్యాను బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు పచ్చి మిర్చి లోడును సీజీ 17 కేఎక్స్ 8952 నంబర్ వ్యానులో తరలిస్తున్నారు. సోమవారం రాత్రి సమయంలో లోడుతో వస్తున్న వ్యాను గేదెను బలంగా ఢీ కొట్టింది. గేదె అక్కడి కక్కడే మృతి చెందగా వ్యాను తిరగబడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. కింద పడ్డ మిర్చి బస్తాలను వేరే వ్యానులో వేసి హైదరాబాద్‌కు తరలించారు.గేదె ఎవరిది అనే విషయం తెలియలేదు.



ఏటూరునాగారం: నినాదాలు చేస్తున్న నాయకులు



వెంకటాపురం(కె)లో..



ములుగు రూరల్: కాశిందేవిపేటలో..



మంగపేట: తిమ్మంపేటలో..

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

ఎస్‌ఎస్‌తాడ్వాయి: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా నాగజ్యోతి హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు పెద్దన్నగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, సర్పంచ్‌లు నాగేశ్వర్‌రావు, గడ్డం అరుణ, మండల మాజీ అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, రాజశ్రీ, మండల ఉపాధ్యక్షుడు చల్లా రజినికర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, ఏటూరునాగారం జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, నాయకులు యాదిరెడ్డి, జైయపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మహిళ నాయకులు స్వరూప, నాగమ్మ, బోనగాని శ్రీనివాస్, విక్రమ్, శ్రీరాములు పాల్గొన్నారు.

ములుగు: జిల్లాలోని బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి చేరుకొని గట్టమ్మ ఆలయం నుంచి లీలాగార్డెన్ వరకు బైక్‌లతో ర్యాలీ నిర్వహించి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను జెడ్పీ చైర్మన్ జగదీష్ ఆవిష్కరించారు. అలాగే అన్ని మండలాలు, గ్రామాల్లో బీఆర్‌ఎస్ గులాబీ జెండా రెపరెపలాడింది.

ములుగు రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవిష్కరించారు. కాశిందేవిపేటలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్య అమర్‌సింగ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం ములుగు జిల్లాలో జరిగిన ప్రతినిధులు సమావేశానికి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు దేవరనేని స్వామిరావు, రాజహుస్సేన్, లియాకత్ అలీ, అజారుద్దీన్, సదర్‌లాల్, అసీమ్ అక్తర్, లక్ష్మయ్య, హరిసింగ్, చంద్రమౌళి, రవి, భాస్కర్ పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలోని తెలంగాణ సెంటర్ వద్ద గ్రామ కమిటీ అధ్యక్షుడు నూనె లింగయ్య, తిమ్మంపేటలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎగ్గడి అర్జున్, బోరునర్సాపురంలో రావుల రమణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ నర్రా శ్రీధర్, మాజీ జడ్పీటీసీ వైకుఠం, మండల నాయకులు రాజుయాదవ్, కాటూరి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె) మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండాను మండల అధ్యక్షుడు గంపా రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం భద్రాచలంలో నిర్వహించిన నియోజకవర్గ ప్రతినిధుల సభకు మండలం నుంచి తరలివెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, మండల కార్యదర్శి శెట్టి మురళి, నాయకులు లక్ష్మీనారాయణ, మద్దుకూరి ప్రసాద్, బాలసాని వేణు, జాగర శాంతమూర్తి, శివాజీ, గాందర్ల నాగేశ్వరావు ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ జెండా పండుగను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి భూపాలపల్లి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావిరి చిన్నికృష్ణ, సర్పంచ్‌లు ప్రభాకర్, దుర్గం నారాయణ, పద్మ, సాగర్, ఉమామహేశ్వరి, లలిత, శారద, గ్రామ అధ్యక్షులు సుధాకర్, వెంకటయ్య, నాయకులు మధూకర్, శ్రీను, సత్యనారాయణ, ముత్తయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ జెండాను టౌన్ అధ్యక్షుడు ఖాజాపాషా ఆవిష్కరించారు. ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మహిళా నాయకులు తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. జయశంకర్‌సార్ విగ్రహానికి టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, సర్పంచ్ రామ్మూర్తి, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూనూరు మహేష్, బోజారావు, చంద్రబాబు, చిన్ని, కాళ్ల రామకృష్ణ, ముత్తేష్, రాంనర్సయ్య పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు



కన్నాయిగూడెంలో..



ఏటూరునాగారం: తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు

కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి



ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ చిరంజీవి

ఎస్ఎస్‌తాడ్వాయి: వడదెబ్బ తగలకుండా ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి అడెపు చిరంజీవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాడ్వాయి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బపై డాక్టర్ చిరంజీవి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ.. ఉపాధి పనులను ఉదయం 10 గంటల వరకే ముగించుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. వడదెబ్బకు గురైన వ్యక్తులకు వంతులు, విరేచానాలు, కాళ్ల లాగడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆస్పత్రికి వచ్చి వైద్య చికిత్స చేయించుకోవాలని సూచించారు.కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి ఉన్నారు.

వాజేడులో భారీ వర్షం

వాజేడు: మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి 9 గంటల నుంచి భారీ వర్షం పడింది. దాదాపు 10 నిమిషాలు వడగళ్ల వాన పడటంతో అన్నదాతలు ఆందోళన చెందారు. రాళ్ల వాన ఎక్కువ సమయం పడితే ధాన్యం రాలుతుందని భయపడ్డారు. రాళ్లు పడటం తగ్గినప్పటికీ వర్షం మాత్రం తగ్గలేదు. దీంతో వరి పంటను కోసిన రైతులు ధాన్యం రాశులపై టార్పాలిన్ కవర్లను కప్పారు. ఉరుములు మెరుపులతో వర్షం రాగానే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. వెంకటాపురం(కె) లోని 132 కేవీ విద్యుత్ లైన్‌లో సాంకేతిక లోపం తలెత్తినట్లు ఏఈ అర్షద్ అహ్మద్ తెలిపారు. వర్షం తగ్గిన తరువాత లైన్ పరిశీలించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయనునట్లు తెలిపారు.

మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దు



కమలాపురంలో పోస్టర్లు అంటిస్తున్న పోలీసులు



కన్నాయిగూడెంలో..



ఏటూరునాగారంలో..

మంగపేట: మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దని సీఐ రాజు అన్నారు. మండలంలోని కమలాపురంలో సమాచారం మాకు బహుమతి మీకు అంటు మావోయిస్టు అగ్రనేత సమాచారం అందించాలని కోరుతూ ఏటూరునాగారం సీఐ రాజు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరుకూడా మావోయిస్టు భావజాలానికి, వారి ప్రలోబాలకు లోనుకావద్దన్నారు. మావోయిస్టులకు సహకరించి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు. ఏజెన్సీలో మావోయిస్టు అగ్రనేతలు, యక్షన్ టీం సంచరిస్తాందనే సమాచారం మేరకు వారి పోస్టర్లను అంటించినట్లు తెలిపారు. ఫొటోలలో ఉన్న మావోయిస్టు నాయకుల సమాచారం తెలిస్తే పోలీసుకలు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, వారికి రూ.5లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బహుమతి అందిస్తామని తెలిపారు. సీఐ వెంట ఏఎస్సై మల్లెల అబ్బయ్య, సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

కన్నాయిగూడెం: సమాచారం మాకు బహుమతి మీకు అంటూ ఎస్సై సురేష్ మావోస్టుల ఫొటోలతో ఉన్న పోస్టర్‌ను మంగళవారం మండంలోని ప్రధాన కూడలిలోని జనప్రవాహం ఉండే ప్రాంతాలల్లో అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. మావొయిస్టులకు ఎవరూ సహకరించొద్దని తెలిపారు.

ఏటూరునాగారం: మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న నాయకుల పోస్టర్లను పోలీసులు మంగళవారం ఆవిష్కరించారు. ఎస్సై రమేష్ మండల కేంద్రంలోని ఐటీడీఏ, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో ఆ పోస్టర్లను అంటించారు. అందులో ఉన్న వారి ఆచూకి తెలిపితే బహుమతి ఇస్తామని ప్రకటించారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు.

గిరిజనులకు అండగా ప్రభుత్వం



ఎంపికైన సభ్యులతో అధికారులు, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉంటుందని పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. మండలంలోని షాపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో స్పెషల్ డ్రైవ్-2లో భాగంగా ఐదు గ్రామాలకు మంగళవారం నైపుణ్యత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. మండలంలోని షాపల్లి 21 మంది సభ్యులు, రాంపూర్ అగ్రహార్ 15 మంది, అల్లంవారిఘణపురంలో 18 మంది, కొండాయిలో 23 మంది, చెల్పాక 14 మంది గిరిజన మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో నైపుణ్యత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేపపిల్లలతో పాటు, తెప్పలు, 75 శాతం రాయితీతో మోటార్ వాహనాలు ఇస్తుందన్నారు. గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. జీవిత బీమా పథకం కింద రూ.5 లక్షల అందజేస్తుందని తెలిపారు. అనంతరం మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి మాట్లాడుతూ.. వలలు విసరడం, ఈత కొట్టడం, వల లాగడం లాంటి మూడు రకాల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాలం వెంకటలక్ష్మి దేవేందర్, క్షేత్రస్థాయి అధికారి రమేష్, మాజీ సర్పంచ్ కొరగట్ల లక్ష్మణ్‌రావు, చింత రమేష్ , మత్స్య సిబ్బంది కృష్ణ, పీసా మోబిలైజర్లు పాయం రాకేష్, రాందేని నరేష్, రాంబాబు, పలక నర్సింహులు, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగులలో నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని జెడ్పీసీఈఓ రఘువరణ్, ఎంపీడీఓ రవీంద్రనాథ్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి సమ్మయ్య నాయక్ తదితరులు ఉన్నారు.

పలిమెల: మండలంలోని నీలంపల్లి, దమ్మూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలను ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీల నిర్వహణపై వాచర్లు, పంచాయతీ కార్యదర్శులకు సలహాలు ఇచ్చారు. అనంతరం నీలంపల్లి గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులు ఉపాధిహామీ పనులకు రావాలని, ప్రభుత్వం ఇస్తున్న ఉపాధిని పొందాలని సూచించారు.

మలేరియా నిర్మూలనకు కృషి



వెంకటాపురం(కె): ర్యాలీ తీస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది



ఏటూరునాగారంలో..



కాటాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



వాజేడు: మానవహారం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఏటూరునాగారం: మలేరియా నిర్మూలనకు ప్రజలు, యువకులు, మహిళలు కృషి చేయాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్, వైద్యుడు మంకిడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంకిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలవ్వలు, పాత కూలర్లు, బురద లేకుండా చూసుకోవాలన్నారు. దోమ తెరలను విధిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమలత, శాముండేశ్వరి, సుచరిత, అనూష, పీహెచ్ఓ శారద, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, హెల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

ఎస్ఎస్‌తాడ్వాయి: మలేరియా నిర్మూలనకు ప్రతి ఒకరూ కృషి చేయాలని వైద్యాధికారి రణధీర్, అడెపు చిరంజీవి అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొండపర్తి, జలగలంచ గొత్తికోయగూడెంలలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గొత్తికోయలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ సంజీవరావు, హెచ్ఈఓ సమ్మయ్య, పీహెచ్ఎన్ నిర్మల, హెల్త్ సూపర్‌వైజర్లు సరస్వాతి, ఖలీల్, ఏఎన్ఎం మంగ, హెల్త్ అసిస్టెంట్లు జయరాంనాయక్, తిరుపతి, ఆశ వర్కర్లు అరుణ, సుశీల పాల్గొన్నారు.

మలేరియా నివారణ బాధ్యత

మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వైద్యాధికారి రంజిత్‌కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని కాటాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ జెండా ఊపి మలేరియా దినోత్సవ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రంజిత్‌కుమార్ మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ సమ్మయ్య, సిబ్బంది అవగాహన కల్పించారు. హెచ్ఈఓ సమ్మయ్య, హెల్త్ అసిసెంట్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ గ్రామస్తులకు దోమతెరల వినియోగం, పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య మహిళ క్లినిక్‌లో 80 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామలక్ష్మి, హోమియో డాక్టర్ పావని, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాజేడు: ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా వాజేడు వైద్యాధికారులు మహేందర్, మధుకర్ ఆధ్వర్యంలో వైద్యశాల సిబ్బంది మంగళవారం మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వైద్యశాలలో సిబ్బందిలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మలేరియా నిర్మూలన, నివారణ అంశాలను తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీఓ విజయ వివరించారు. సూర్యప్రకాష్, కోటిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్, కారం నిఖిల్‌కుమార్, యమున ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జనావాసాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా మురుగు నీరు లేకుండా చూసుకోవాలని, మలేరియా బారినపడకుండా పాటించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వేణు, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, హెచ్‌వి ముత్తమ్మ, ఏఎన్ఎం అరుణ, సీతారావమ్మ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



మంగపేట: రాజుపేటలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఎస్ఎస్ తాడ్వాయి: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

కాటారం: సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై చిలుముల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని విలాసాగర్‌లో పోలీస్‌శాఖ ద్వారా ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను సర్పంచ్ జనగామ రమాదేవితో కలిసి ఎస్సై శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కెమెరాలు పోలీస్‌శాఖలో మూడో నేత్రం వంటిది అని వంద మంది పోలీసులకు సమానంగా ఒక్క సీసీ కెమెరా నిఘా ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో దాతల సహకారంతో పోలీస్‌శాఖ ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత భావించాలని అహింస, వివాదాలకు పూనుకోవద్దని సూచించారు.